# మన గ్రంథాలయోద్యమం



గ్రంథాలయ పితామహ
**శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య**



ఆంధ్ర పితామహ
**శ్రీ మాడపాటి హనుమంతరావు**

## డాక్టరు వెలగా వెంకటప్పయ్య

# మన గ్రంథాలయోద్యమం



రచన

డాక్టరు వెలగా వెంకటప్పయ్య పిహెచ్.డి.

రాష్ట్ర పౌర గ్రంథాలయ శాసన వజ్ర జయంతి,
ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ శత జయంతి,
గ్రంథాలయ పితామహ అయ్యంకి 125వ జయంతి
సందర్భాలలో ప్రచురణ

మన గ్రంథాలయోద్యమం

ప్రచురణ :

**డాక్టరు వెలగా వెంకటప్పయ్య**

4-54-49 ఐతానగరం

తెనాలి 522 201

ప్రతులకు :

**నవరత్న బుక్ హౌస్**

28-22-20, రహిమాన్ వీధి,

అరండల్‌పేట, విజయవాడ - 520 002

వెల : **రూ. 300-00**

టైప్ సెట్టింగ్ :

**లిల్లీ గ్రాఫికల్ డివిజన్,** తెనాలి.

ముద్రణ :

**గోపాలస్వామి ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

గాంధీనగర్, విజయవాడ - 3.

గ్రంథాలయ పితామహ

**అయ్యంకి వెంకట రమణయ్య**

ఆంధ్ర పితామహ

**మాడపాటి హనుమంతరావు గార్ల**

– పవిత్ర స్మృతికి –

# ఈ గ్రంథ నేపథ్యం

## రచనా ప్రణాళిక

హైదరాబాదులోని భారత సమాజ విజ్ఞాన పరిశోధన మండలి, దక్షిణ ప్రాంతీయ కేంద్రం (ICSSR - SRC) చేపట్టిన ORAL HISTORY PROGRAMME క్రింద విషయసేకరణ నిమిత్తం వారి కోరికపై 1977-1982 మధ్యకాలంలో ఉద్యమంలో ప్రముఖ కార్యకర్తలైన ఈ దిగువ ఉదహరించిన పెద్దల అనుభవాలను ఆడియో క్యాసెట్ టేపు ద్వారా రికార్డు చేశాను.

1 శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య
2 శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు
3 శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య
4 శ్రీ పాతూరి నాగభూషణం
5 శ్రీ కోదాటి నారాయణరావు
6 శ్రీ గోపాలరావు ఎక్బోటే
7 శ్రీ గద్దె రామమూర్తి
8 శ్రీ చెరువు సుబ్రహ్మణ్యశాస్త్రి
9 శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త
10 శ్రీ అమళ్ళదిన్నె గోపీనాథ్

టేపురికార్డు చేసిన ప్రసంగ భాగాలు, లభిస్తున్న పుస్తకాలు, పత్రికల సంపుటాలు, నివేదికలు, ఇతర రికార్డుల ఆధారంగా ఈ రచనకు ప్రయత్నం జరిగింది. తొలుత తయారుచేసింది ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమంపై ఒక మోనోగ్రాఫ్ మాత్రమే. నేడు మీకు అందిస్తున్న ఈ గ్రంథం ఆ మోనోగ్రాఫ్‌కు విస్తృతరూపం. ఇంతకు ముందు ప్రచురించిన ఆంధ్ర, తెలంగాణా గ్రంథాలయ ప్రగతి (1973), ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం (1985) నుంచి చాలా సమాచారం తీసుకున్నాను. తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన అధిక సమాచారం 1926 నుంచి 1970 వరకు గోలకొండ పత్రిక నుంచి తీసుకున్నాను. ఈ పత్రిక నుంచి గ్రంథాలయాలకు సంబంధించిన వార్తాంశాలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఎత్తి రాయించాను. తెలంగాణా ఉద్యమ సమాచారానికి గోలకొండ పత్రికలోని వివరాలు ప్రధాన ఆధారం.

## మరో మంచి అవకాశం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు 2003 - 2008 మధ్య కాలంలో 19, 20 శతాబ్దాల తెలుగు వెలుగులు ఐదు సంపుటాలను తయారు చేసే అవకాశం నాకు కల్పించారు. ఇందువలన రాష్ట్రం నలుమూలల గ్రంథాలయ సేవలందించిన వారు, ఇంతకు ముందు చరిత్ర కెక్కని పలువురు గురించి తెలుసుకొనే మహదవకాశం కలిగింది. ఆ సమాచారాన్ని ఈ గ్రంథంలో వినియోగించి ఈ గ్రంథాన్ని వీలయినంత సమగ్రంగా ప్రచురిస్తున్నాను.

## చారిత్రక విభాగాలు

ఉద్యమం వ్యాప్తిలోకి వచ్చిన చారిత్రక పరిస్థితుల దృష్ట్యా ఈ చరిత్రను స్థూలంగా మూడు విభాగాలు చేశాను.

1 ఆంధ్ర ప్రాంతం - 1950 వరకు
2 తెలంగాణా ప్రాంతం - 1955 వరకు
3 ఆంధ్రప్రదేశ్ - 1956-2009

పై మూడు భాగాలలోనూ స్పష్టమైన విభజనకు వీలుకాని వయోజన విద్య, గ్రంథాలయ శాస్త్ర బోధన, గ్రంథాలయ సంఘాలు, గ్రంథాలయ సాహిత్యం, పుస్తకాల ముద్రణ, ప్రచురణ, సేవావ్రతులు - మొదలైన అంశాలను మూడవ భాగంలోనే చేర్చాను. విషయ వివరణలో, విశ్లేషణలో రాగద్వేషాలకు అతీతంగానే రచన చేయడానికి, వినయపూర్వకమైన ప్రయత్నం జరిగింది.

## రచనకు చేయూత

ఈ రచనకు ఉత్తేజం కలిగించిన ఒక ముఖ్యాంశం - గ్రంథాలయోద్యమంలో పనిజేసిన హెచ్చుమంది పెద్దలతో సన్నిహిత పరిచయం, జీవితంలో ఇదొక మహద్భాగ్యంగా భావిస్తున్నాను. ఆ మహదావకాశం ఉద్యమం తాలూకు అనుపానులు మరింత సన్నిహితంగా తెలుసుకోడానికి దోహదం చేసింది. ఈ సందర్భంలో నాకు ORAL HISTORY PROGRAMME అప్పగించి, ప్రోత్సహించిన భారత సమాజ విజ్ఞాన పరిశోధన మండలి, దక్షిణ ప్రాంతీయ కేంద్రం డిప్యూటీ డైరెక్టరు, చిరకాల మిత్రులు డాక్టర్ పి. సత్యనారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయవలసి ఉంది. అన్ని స్థాయిలలో వారి సాయం, ప్రోత్సాహం లేకపోతే ఇంత సమగ్రంగా రచన వచ్చేది కాదు.

ఈ రచన ఆసాంతం ఓపిగ్గా చదివి తగిన చేర్పులు, మార్పులు, పొరపాట్లు సూచించి, ఎంతో విలువైన సూచనలు చేసి, ముందు మాటలు రాసిన డాక్టర్ కాట్రగడ్డ శారద సాయాన్ని మరువలేను. వారికి నా ధన్యవాదాలు.

వ్యాసాంతంలో రెఫరెన్సులు ఇవ్వడంలో అనుకూల క్రమం పాటించాను. ఉదాహరణకు గతంలో వెంకటరమణయ్య, అయ్యంకి అని తిరకాసుగా పేర్లు ఇచ్చేవారు. అలాగే సూటిగా ఉండాలనే ఉద్దేశంతో అయ్యంకి వెంకటరమణయ్య అనే ఇచ్చాను. ఇందు పూర్తి పేర్లను మధ్యలో విరిచే సంప్రదాయానికి స్వస్తి చెప్పాను.

ఈ గ్రంథ రచన నా చిరకాల జీవిత లక్ష్యం. ఇది నెరవేరినందుకు ఎంతో ఆనందంగా ఉంది.

తెనాలి
డిశంబరు 2009

వెలగా వెంకటప్పయ్య

# ఈ గ్రంథ పరిచయం

## (ఆంధ్ర గ్రంథాలయోద్యమ ప్రత్యేకత)

మన గ్రంథాలయోద్యమం అనేక విశిష్టతలు కలిగినదని అంగీకరించక తప్పదు. ఈ ఉద్యమ ప్రారంభకులు అయ్యంకి వెంకటరమణయ్య, సూరి వెంకటనరసింహం తొలి రథసారథులు. భూపతిరాజు తిరుపతిరాజు, కాళ్లకూరి నరసింహం పంతులు, కాశీనాధుని నాగేశ్వరరావు, తరువాత తరంలో కల్లూరి సుబ్బారావు, పప్పూరి రామాచార్యులు, శరణు రామస్వామిచౌదరి, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, మారేపల్లి రామచంద్రశాస్త్రి ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపారు. ఉద్యమం వ్యవస్థాపరమై చట్టం అమలులోకి వచ్చాక అమళ్ళదిన్నె గోపీనాథ్, దొండపాటి దేవదాసు, వెలగా వెంకటప్పయ్య ప్రభృతులు ఎనలేని సేవలందించి గ్రంథాలయ ప్రతిష్ఠ పెంచారు.

ఆంధ్ర గ్రంథాలయోద్యమం ఒక అపూర్వమైన ప్రజా ఉద్యమం. ఈ గ్రంథానికి మూలకందమైన ఆంధ్ర గ్రంథాలయోద్యమ వివరణ, విశ్లేషణమే గ్రంథానికి గల విశిష్టతకు ఆధారం. కొన్ని ప్రధానమైన పార్శ్వాలను దృష్టిలో ఉంచుకొని రచయిత గ్రంథరచనా ప్రణాళికను రూపొందించారు. గ్రంథ ప్రాశశ్త్యానికి పునాది, గ్రంథ రచనను నిర్దేశించిన ముఖ్యమైన అంశాలు పరిశీలిద్దాం.

సామాజిక విజ్ఞానశాస్త్ర సాంఘిక ఉద్యమాల అధ్యయన పద్ధతితో గ్రంథాలయ ఉద్యమ పురోగతిని వివరించారు. సమాజంలో మార్పు ప్రక్రియలో భాగంగా రూపొందిన కొత్త సాంఘిక, ఆర్థిక రాజకీయ శాస్త్ర సాంకేతిక శక్తుల సమిష్టి కృషితో వ్యవస్థాపరమైన సాంఘిక మార్పు కోసం ఉద్యమాలను నడిపిస్తాయి. గ్రంథ రచనకు ఇది మూలసూత్రం. కనుక ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో 19వ శతాబ్దం చివరి పాదంలో, 20వ శతాబ్దం మొదటి పాదంలో ఆవిర్భవించి పరిణత చెందిన కొత్త సాంఘిక శక్తులను పేర్కొని గ్రంథాలయోద్యమ స్వరూప స్వభావాలను వివరించి మదింపు చేశారు. ఆంధ్ర ప్రాంతంలో గ్రంథాలయోద్యమం ఒక ప్రజా ఉద్యమంగా విలసిల్లి అన్ని ఉద్యమాలకు కేంద్రస్థానంగా వర్ధిల్లి “తెలుగు జాతిని ప్రభావితం చేసింది” (పు. 51). జాతీయోద్యమం, సాంఘిక సంస్కరణోద్యమం, ఆంధ్రోద్యమం గ్రామ పునర్నిర్మాణం, అక్షరాస్యతా ఉద్యమం, మహిళా ఉద్యమం, విప్లవోద్యమం మొదలైన ఉద్యమాలన్నింటికీ గ్రంథాలయోద్యమం చేయూతనిచ్చి వ్యవస్థాపరమైన మార్పుకు నాంది పలికింది. తెలంగాణా ప్రాంతంలో గ్రంథాలయాలు ఆంధ్ర భాషా నిలయాలుగా, ప్రజల సంస్కృతీ పరిరక్షణ కేంద్రాలుగా నిర్మింపబడి కృషి చేసి సాంఘిక పురోగతికి తోడ్పడ్డాయి. ప్రజా చైతన్యాన్ని, ప్రోది చేశాయి. ఆనాడు తెలంగాణాలో ఉన్న నిరంకుశ పాలకులతో తలపడే ప్రజల రాజకీయ పోరాట స్ఫూర్తికి గ్రంథాలయాలు కేంద్రాలు. బృహత్తర సాంఘిక ఉద్యమానికి గ్రంథాలయోద్యమం ఒక పార్శ్వం. నాటి చారిత్రక నేపథ్యంలో గ్రంథాలయోద్యమం ప్రధాన భూమికను నిర్వహించింది. అన్ని ఉద్యమాలకు అది జీవనాడి. గ్రంథాలయోద్యమ చరిత్రను కళ్ళకు కట్టినట్లుగా నవలా సాహిత్యమంత మనోహరంగా చిత్రీకరించారు వెంకటప్పయ్యగారు.

వృత్తిరీత్యా తన విశేష అనుభవానికి యునెస్కో ప్రకటించిన పౌర గ్రంథాలయాల మానిఫెస్టో జోడించి రచయిత నేటికాలంలో గ్రంథాలయోద్యమపు లక్ష్యాలను కార్యక్రమాలను వివరించారు. ప్రజాస్వామిక యుగంలో గ్రంథాలయాలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వాటికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని గ్రంథాలయాలు ప్రజలకు అందించాలి. గ్రంథాలయం ప్రజాభిప్రాయాన్ని తెలిపే సంస్థగా రాణించాలి. లభ్యమవుతున్న సమాచార సాధనాలను వినియోగించి గ్రంథాలయాలు సమాచార కేంద్రాలుగా పనిచేయాలి. గ్రంథాలయాలు దేశ సంస్కృతీ పరిరక్షణ నిలయాలు కావాలి. గ్రంథపాలకులు సేవాభావంతో పాటు పోటీ తత్వాన్ని అలవర్చుకొని గ్రంథాలయ సేవను సమాజ పురోగతికి సోపానంగా రూపొందించాలి. గ్రంథాలయాల మనుగడ కోసం గ్రంథాలయోద్యమం ఇట్టి బృహత్కర కర్తవ్యాన్ని నిర్వహించాలి.

ఈ గ్రంథ ప్రామాణికతకు ప్రాశశ్త్యానికి ఇంతటి విస్తృతమైన నేపథ్యముంది. రచయితకు ఇదంతా కరతలామలకం. మన గ్రంథాలయోద్యమం ప్రజా ఉద్యమే కాక విశాల ప్రాతిపదికపై సార్వజనిక పౌర గ్రంథాలయాల స్థాపనకు నాంది పలికింది. గ్రామ పునరుజ్జీవనానికి గ్రామీణ ప్రజలను చైతన్యపరచటానికి వయోజన విద్యావ్యాప్తికి అంకితమైనవి. స్వచ్ఛంద కార్యకర్తలు వందల కొలది గ్రంథాలయాలను గ్రామాలలో స్థాపించి నిర్వహించారు. గ్రంథాలయ సేవను నిరక్షరాస్యులకు మహిళలకు బాల బాలికలకు నిమ్నజాతి ప్రజలకు అందించారు. ఆనాడు లభించిన సాంకేతిక పరికరాలను గ్రంథాలయ సేవలో వినియోగించారు. ఎన్నో వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రంథాలయోద్యమాన్ని ముందుకు నడిపించారు. ఎంతో ప్రాముఖ్యం గల స్థానిక అంశాలను (నెల్లూరు గోడ వార్తా పత్రిక (పుట :74), రాయలసీమ పేరు ఆవిర్భావం (పుట :48), గుంటూరు పురపాలక సంఘ గ్రంథాలయం దగ్ధం సందర్భంలో ఆంధ్రజ్యోతి సంపాదకీయం :(పుట: 280-271) మొదలైనవి జోడించి గ్రంథాన్ని రసవత్తరంగా రాశారు. మన గ్రంథాలయోద్యమ మహోజ్వల చరిత్రను వారసత్వాన్ని రచయిత చక్కగా వివరించారు. భారతదేశంలో గ్రంథాలయోద్యమావిర్భావానికి వ్యాప్తికి ఆంధ్రగ్రంథాలయోద్యమం మార్గదర్శి. స్థానిక ప్రాంతీయ జాతీయ స్థాయిలో నిర్వహించి గ్రంథాలయోద్యమంలో నెలకొన్న పరస్పర సహకారాన్ని ప్రభావాన్ని ఉపయుక్తంగా రచయిత విశ్లేషించారు.

ఈ గ్రంథంలో రచయిత అభిప్రాయాలు కొన్నిటితో నేను ఏకీభవించలేను. అయినా ఈ గ్రంథం గొప్ప క్లాసిక్ అని నా భావం.

విశాఖపట్నం
ఆంధ్ర విశ్వకళాపరిషత్

కొట్రగడ్డ శారద
విశ్రాంత ఆచార్యులు

# రచయిత గురించి

*గ్రంథాలయ శాస్త్ర ప్రవీణుడు, గ్రంథాలయోద్యమంలో నా వారసుడు వెలగా వెంకటప్పయ్యగారి కృషిని అభినందిస్తూ, ఆశీర్వదిస్తున్నాను.*

*– గ్రంథాలయ పితామహ **అయ్యంకి వెంకట రమణయ్య** (1975)*

*వెలగా వెంకటప్పయ్యగారు గ్రంథాలయోద్యమంలో సంబంధం ఉన్న వారందరికీ సుపరిచితులు. వయస్సులో చిన్నవారైనా విజ్ఞానం, కృషి – ఈ రెంటి దృష్ట్యా వారి స్థానం అగ్రశ్రేణిలో ఉన్నది.*

*– **దేవులపల్లి రామానుజరావు** (1973)*

*స్వయంకృషి ద్వారా అనుభవాన్ని, జ్ఞానాన్ని సంపాదించుకొని, సేవా పరాయణత్వంలో తాను నేర్చిన జ్ఞానాన్ని లోకాని కందించే సంకల్పంతో కృషి చేస్తున్న డాక్టర్ వెలగా వెంకటప్పయ్యకు మా హృదయపూర్వక అభినందనలు.*

*– **గ్రంథాలయ సర్వస్వము** – సంపాదకీయం (1970)*

*డాక్టర్ వెలగా వెంకటప్పయ్యగారు నిర్వహణా దక్షత గల గ్రంథాలయ సేవకుడు. గ్రంథాలయ శాస్త్రంలో నిష్ణాతుడు. వయోజన విద్య ద్వారా ప్రజానీకానికి అందిస్తున్న విజ్ఞాన వికాస విధానంలో సిద్ధహస్తుడు. ఆంధ్ర దేశంలోని గ్రామ గ్రంథాలయ విధానాన్ని అనుభవంతో అవలోకనం చేసుకొని వారు నిరంతరం చేస్తున్న కృషి ప్రశంసనీయం.*

*– **వావిలాల గోపాలకృష్ణయ్య** (1980)*

*ఆంధ్ర గ్రంథాలయోద్యమంపై పూర్తి అవగాహన కలిగిన కొద్దిమందిలో వెంకటప్పయ్య గారొకరు. వారు ఈ రచన చేయడానికి అన్ని విధాల అర్హులని నా అభిప్రాయం. వారికి నా అభినందనలు.*

*– డాక్టర్ **కాట్రగడ్డ శారద** (1980)*

*గ్రంథాలయానికి మరోపేరు సోదరుడు వెంకటప్పయ్య*

*- **నాగభైరవ కోటేశ్వరరావు** (2005)*

# ఉద్యమ సూచి

## మొదటి భాగం : ఆంధ్ర ప్రాంతం


| | | |
|---|---|---|
| 1 | గ్రంథ నిక్షేపాలు : వాటి ప్రభావం | 12 |
| 2 | గ్రంథాలయాల ప్రయోజనం నాడు – నేడు | 18 |
| 3 | తొలి గ్రంథాలయాలు | 23 |
| 4 | రాతప్రతుల భాండాగారాలు : తొలి పౌర గ్రంథాలయాలు | 37 |
| 5 | ఆంధ్ర గ్రంథాలయోద్యమ స్వరూప స్వభావాలు | 51 |
| 6 | ఉద్యమ తొలి దినాలు : యువకుల ముందంజ | 59 |
| 7 | ఉద్యమ ప్రచారం : నింగికెగసిన ఉత్సాహం | 65 |
| 8 | ఉద్యమ వ్యాప్తి : పెరిగిన గ్రంథాలయాలు | 77 |
| 9 | విప్లవ కేంద్రాలుగా గ్రంథాలయాలు | 84 |


## రెండవ భాగం : తెలంగాణా ప్రాంతం


| | | |
|---|---|---|
| 10 | తెలంగాణా ఉద్యమ స్వరూప స్వభావాలు | 97 |
| 11 | తొలి గ్రంథాలయాలు : ఆంధ్ర భాషా నిలయాలు | 101 |
| 12 | ఆంధ్ర జన సంఘ కృషి | 116 |
| 13 | ఉద్యమ వ్యాప్తికి ప్రతిబంధకాలు : అనుసరించిన వ్యూహాలు | 124 |
| 14 | ఉద్యమానికి చేయూత నిచ్చిన సంస్థలు | 138 |
| 15 | తెలంగాణాలో ఆంధ్ర దేశ గ్రంథాలయ మహాసభల ప్రభావం | 143 |
| 16 | ఉద్యమ వికాసం – తెలుగు బావుటా ప్రభంజనం | 146 |


## మూడవ భాగం : ఆంధ్ర ప్రదేశ్


| | | |
|---|---|---|
| 17 | పౌర గ్రంథాలయ చట్టం – రూపురేఖలు | 151 |
| 18 | పౌర గ్రంథాలయ వ్యవస్థ | 162 |
| 19 | పౌర గ్రంథాలయ సేవ | 168 |
| 20 | పౌర గ్రంథాలయ ప్రగతికి చేయూత | 186 |
| 21 | వయోజన విద్యా ఉద్యమం | 192 |
| 22 | ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ సంఘాలు | 209 |
| 23 | ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ శాస్త్ర బోధన | 226 |

24 గ్రంథాలయ విజ్ఞాన వాఙ్మయం 232

25 పుస్తకాల ముద్రణ ప్రచురణ 242

26 భారత గ్రంథాలయోద్యమం : ఆంధ్రుల కృషి 247

27 గ్రంథాలయ సేవావ్రతులు 252

28 పౌర గ్రంథాలయ రంగంలో కొన్ని చిరస్మరణీయ ఘట్టాలు 259

29 గ్రంథాలయ రంగంలో కొన్ని అపశ్రుతులు 266

30 అదనపు సమాచారం 278

అనుబంధం – 1 సిన్హా కమిటీ సిఫారసులు 1959 278

అనుబంధం – 2 ఎక్బోటే కమిటీ సిఫారసులు 1978 280

అనుబంధం – 3 వావిలాల కమిటీ సిఫారసులు 1979 284

అనుబంధం – 4 పౌర గ్రంథాలయ రంగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజి 288

అనుబంధం – 5 డిజిటల్ గ్రంథాలయాల ప్రయోజనాలు 291

అనుబంధం – 6 తెలుగు సాఫ్ట్‌వేర్ ఒక వరం 293

అనుబంధం – 7 రాజీవ్ ఇన్టర్నెట్ విలేజ్ 294

అనుబంధం – 8 విజయనగరంలో విజయప్రథమ్ 296

అనుబంధం – 9 పౌర గ్రంథాలయ మానిఫెస్టో, 1994 297

అనుబంధం – 10 పౌర గ్రంథాలయ మార్గదర్శక సూత్రాలు, 2001 299

అనుబంధం – 11 జాతీయ విజ్ఞాన ఉద్యమం 300

అనుబంధం – 12 ముద్రిత గ్రంథాలకు కాలదోషం పట్టనున్నదా ! 302

అనుబంధం – 13 ఎన్నిరకాల బైబిళ్లో 303

అనుబంధం – 14 ఆంధ్ర గ్రంథాలయోద్యమము : సింహావలోకనము 304

31 గ్రంథాలయ అభివృద్ధి : కాలక్రమ సూచి 310

32 నిర్దిష్ట అనుక్రమణిక 331


––0––

## మొదటిభాగం :

# ఆంధ్ర ప్రాంతం

పుస్తకాల ప్రభావం, ప్రయోజనం తొలి గ్రంథాలయాలు – గ్రంథాలయోద్యమ స్వరూపం – ఉద్యమ వ్యాప్తి – వయోజన విద్య – ఉద్యమంలో మలుపులు – 1950 వరకు.

**ఉద్దేశం**

జాతీయోద్యమం – ఆంధ్రుల సర్వతోముఖ వికాసం – సంస్కృతి పరిరక్షణ

# 1 గ్రంథ నిక్షేపాలు - వాటి ప్రభావం

భారతీయ సాహిత్య సంప్రదాయం అత్యంత ప్రాచీనమైనది. మౌఖికంగానే వేదాలు క్రీ.పూ. వెయ్యి సంవత్సరాల నాటికే రూపొందాయని చరిత్రకారులు ఊహిస్తున్నారు. ఇంతటి అపురూప వాఙ్మయం ప్రపంచంలో ఆనాడు ఈనాడు కూడా ఏ తావున లేదు. వేదాల కంటే ముందే క్రీ.పూ. 4500 సంవత్సరాల నాడు మంత్రాలు, క్రీ.పూ. 2500 సంవత్సరాల నాడు బ్రాహ్మణాలు వెలిశాయని తిలక్ అభిప్రాయం[1]. ఉపనిషత్తులు క్రీ.పూ. వెయ్యేళ్ళనాడున్నాయని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అభిప్రాయం. ఇలా మౌఖికంగానే మన సాహిత్య సంప్రదాయం చాలా కాలం సాగింది. జగత్ప్రసిద్ధమైన మన మహాభారత ఇతిహాసం[2] క్రీ.పూ. మూడు నాలుగు శతాబ్దాల నుంచీ, రామాయణం క్రీ.పూ. మొదటి దశాబ్దం చరిత్రకారులు ఊహిస్తున్నారు[3].

### లిపి అవతరణ : గ్రంథ రచన

దాదాపు అదే కాలంలో వేయి సూర్యుల వెలుగుతో మనదేశంలో వెలుగొందిన బౌద్ధమతం లిపి వాడుకను ప్రవేశపెట్టింది. క్రీ.పూ. మూడో శతాబ్దంలో పాలించిన అశోక చక్రవర్తి శాసనాలను లిపి బద్ధం చేశాడు. రాళ్ళ మీద ప్రారంభమైన వ్రాత, వెండి, బంగారు, రాగి, ఇనుము మొదలైన లోహాల మీదకు, భూర్జ పత్రాలు, వస్త్రాలు, తాటి ఆకుల మీదకు వచ్చింది. క్రీ.శ. 1310కి గాని వ్రాత కాగితం మీదకు ఎక్కలేదు. ఆనాటి సామాజిక పరిస్థితులు భిన్నంగా ఉండేవి. సమాజంలో అగ్రవర్ణాలకు అధిక ప్రాధాన్యం ఉండేది. చదువు, సాములు, సంఘ పెత్తనాలు కొన్ని కులాలకే పరిమితంగా ఉండేవి. చదువంతా మౌఖికంగా ఏళ్ళ తరబడి జరుగుతూ ఉండేది. పెత్తందారీ పరిపాలన నల్లేరు మీద బండిలా సాగుతుండేది. ఆ అవకాశాన్ని పురస్కరించుకొని"*దురదృష్టవశాత్తూ మొదటి నుంచీ మన దేశంలో పాండిత్యం, ప్రతిభ, విద్య అన్నీ కొద్ది మంది చేతులలోకి వెళ్ళిపోయి అగ్రవర్ణాల వారి హక్కు భుక్తాలైపోయాయి. పండితులు, విద్వాంసులైన బ్రాహ్మణులు, ముల్లాలూ ఈ కోవకు చెందినవారే"*[4] "*అసూయాపరులైన కొందరు బ్రాహ్మణులు తమ వరకే విద్యను పరిమితం చేసుకొని, బ్రాహ్మణేతరులను విద్యకు పవిత్ర గ్రంథాల అధ్యయనానికి దూరంగా ఉంచేవారు. అంతేగాక ఈ గ్రంథాలను లిపిబద్ధం చేస్తే వాటి పవిత్రత తగ్గిపోతుందని చెప్పేవారు. ఈ సంప్రదాయం కొన్ని శతాబ్దాల వరకు సాగింది. అయినా నేటికీ సంప్రదాయబద్ధమైన"*[5] గ్రామీణ ప్రజలలో ఈ పాత వాసనలు తొంగిచూస్తూనే ఉన్నాయి[5]. మారుతున్న సాంఘిక పరిస్థితుల దృష్ట్యా సామాన్య మానవుడు లిపిని, రాతను, గ్రంథ సంపదను సంపుటీకరించుకొని సంస్కృతీ విజయపరంపరను సాధిస్తూ వచ్చారు. ఈ సాధనలో అతని ప్రధాన ఆధారం గ్రంథాలు మాత్రమేనని చరిత్ర చెబుతోంది.

## పుస్తక ప్రపంచం : మానవ చిత్రం

ఎందరు ఏమనుకున్నా, ఎలా ఊహించినా ఒక విషయం మాత్రం నిజం. ఈ *"మానవ ప్రపంచం ఒక అద్భుత సృష్టి. అతడు నిర్మించినదేదీ శాశ్వతం కాదు. కాలయవనిక మాటున రాజ్యాలు నశిస్తాయి. భావాలు మరుగున పడిపోతాయి. నాగరికత మోటై మాయమౌతుంది. కొంత స్తబ్దకాలం పిదప కొత్త జాతులు వస్తాయి. కాని పుస్తక ప్రపంచం అలా కాదు, కాలం గడిచిన కొద్దీ మరింత తాజాగా – రాసిన రోజువలె, మరింత తాజాగా, కొన్ని శతాబ్దాలు గడచినా – మానవ హృదయాలలోని భావాలను స్పందిస్తూ ఉంటాయి"* అని ఒక విజ్ఞానవేత్త అన్న మాటలు నాటివైనా నేటివిగానే తోస్తూ ఉంటాయి.

*ఈ స్పందన, ఆర్తి, స్ఫూర్తి గ్రంథాల ద్వారానే సాధ్యమౌతుంది. గ్రంథం ఒకనాటి అవసరం కాదు. ఒక జాతి జీవితావసరం. జీవితాంతం మనతో ఉండదగింది. మనకు కటుంబం దూరం కావచ్చు. బంధువు చెంతలేకపోవచ్చు. మిత్రులు దరికి రాకపోవచ్చు. "పుస్తకాలు చెంత ఉంటే మనకు ఏ లోపం ఉండదని" రస్కిన్, టాల్‌స్టాయ్, మహాత్మాగాంధీ, రాధాకృష్ణన్ మొదలైన మహనీయులు పదే పదే చెబుతూ వచ్చారు.*

*గాంధీజీ ఒక చోట "నా మాతృదేవి మృతి చెందినపుడు ఒక సద్గ్రంథం ఆ స్థానాన్ని చోటు చేసుకుందని" చెబుతారు. అది అందరికీ అనుభవైక వేద్యం. అంతేగాక మరొక ప్రసిద్ధ రచయిత ముల్కరాజ్ ఆనంద్ "పుస్తకాలు ఆత్మశక్తిని ప్రసాదిస్తా"యని చెబుతారు. నీరసించిపోయి నిస్తేజుడై పోయిన మనిషిని ఉత్తేజపరుస్తూ పుస్తకాలు అతనికి కొత్త శక్తిని ప్రసాదిస్తాయి. జీవితాన్ని కాని, అభిప్రాయాలను కాని, ఇతరులతో పోల్చుకుంటూ, కొత్త విలువలను సృష్టించుకొనడానికి, పరిపూర్ణమైన జీవితాన్ని సాగించడానికి, విశాలమైన దృక్పథాన్ని అలవర్చుకొనడానికి, ఈ సృష్టిలో అంతర్గతమైవున్న శక్తులను, విశిష్టమైన లక్షణాలనూ పొంది తరించి విశ్వమానవుడిగా రూపొందించడానికి పుస్తకాలు దోహదం చేస్తాయి.[6] అని చెప్పడంలో ఎంతో వాస్తవం కనిపిస్తుంది.*

పానుగంటి రామారాయనిం గ్రంథ సాన్నిధ్యాన్ని ఇలా చెబుతారు. "గ్రంథ సాన్నిధ్యము గ్రంథకర్తల సాన్నిధ్యము నంతటిది. అట్టి ఈ సాన్నిధ్యమెంతటి మేలుల జేకూర్చగలరు. చదువని వారలం గూడ జదువ బురికొల్పగలదు. నలువురట జేరిన తోడనే గ్రంథముల గురించి ప్రస్తావము రాకపోవచ్చు. ఆ మాటల వినువారు గ్రంథముల స్వయముగా జదివి యందలి సారస్యముల గ్రహింప నువ్విళ్లూరు చుందురు"[7].

*చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు ప్రథమ ఆంధ్ర దేశ గ్రంథ భాండాగార ప్రతినిధుల మహాసభలో గ్రంథాల ప్రయోజనాన్ని గురించి ఇలా ముచ్చటించారు. "గ్రంథములనగా మహా పురుషుల చిరకాలనుభవములు. మహోన్నత చిత్తుల విజ్ఞానములు. మనుష్యులకు గ్రంథముల వంటి*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mana+Grandhalayodyamam**

* * *